RNI - APTEL/2013/48347

EDITOR:
S. NAGESWARAO (Jeevan)

Email : rcf2011mnm@gmail.com

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

# REAL CHRISTIAN FAMILY

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152

విజయపధములో
గత 3 సంవత్సరాలుగా
ఎంతో ప్రేమాదరణలతో
ఈ పత్రికను ఆదరిస్తున్న
ప్రియ పాఠకులకు,
ప్రకటనదారులకు,
సేవకులకు, మరియు
విశ్వాసులకు
మృత్యుంజయుడైన
క్రీస్తు పేరట

ఈస్టర్ శుభాకాంక్షలు

ఎడిటర్. పాస్టర్ జీవన్

Published from VISAKHAPATNAM    సంపుటి : 3    సంచిక : 04    ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్)    2015    ఏప్రిల్    పేజీలు : 8    ₹ : 10/-

## యేసుక్రీస్తు సిలువ మరణ ప్రవచనాలు - వాటి నెరవేర్పు



**ప్రభువు తన స్నేహితుని ద్వారా అప్పగించబడుట :**

ప్రవచనం : నేను నమ్ముకొనిన నా విహితుడు నా యింట భోజనము చేసినవాడు నన్ను తన్నుటకై తన మడిమెనెత్తెను. **-కీర్తన 41:9.**

నెరవేర్పు : ఆయన ఇంకను మాటలాడుచుండగా పండ్రెండు మందిలో ఒకడగు యూదా వచ్చెను. వానితోకూడ బహు జనసమూహము కత్తులు గుదియలు పట్టుకొని ప్రధానయాజకుల యొద్దనుండియు ప్రజల పెద్దల యొద్దనుండియు వచ్చెను. ఆయనను అప్పగించువాడు - నేనెవరిని ముద్దుపెట్టుకొందునో ఆయనే యేసు; ఆయనను పట్టుకొనుడని వారికి గురుతు చెప్పి వెంటనే యేసు నొద్దకు వచ్చి - బోధకుడా, నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దుపెట్టుకొనెను. యేసు-చెలికాడా, నీవు చేయవచ్చినది చేయుమని అతనితో చెప్పగా వారు దగ్గరకు వచ్చి ఆయనమీదపడి ఆయనను పట్టుకొనిరి. **-మత్తయి 26:47-50.**

**ప్రభువు 30 వెండి నాణెములకు అమ్మబడుట :**

ప్రవచనం : మీకు అనుకూలమైనయెడల నా కూలి నాకియ్యుడి, లేనియెడల మానివేయుడని నేను వారితో అనగా వారు నా కూలికై ముప్పది తులముల వెండి తూచి యిచ్చిరి. **-జెకర్యా 11:12.**

నెరవేర్పు : అప్పుడు పండ్రెండు మందిలో నొకడగు ఇస్కరియోతు యూదా, ప్రధానయాజకులయొద్దకు వెళ్లి - నేనాయనను మీకప్పగించిన యెడల నాకేమి ఇత్తురని వారినడిగెను. అందుకు వారు ముప్పది వెండి నాణెములు తూచి వానికి ఇచ్చిరి.

మిగిలినది 6వ పేజీలో...

"నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును" - సామెతలు 4:7,8

కస్టమర్ ప్రియులందరికి ఈస్టర్ శుభాకాంక్షలు

హెవెన్ వే బైబిల్ హౌస్
HEAVEN WAY BIBLE HOUSE

సరిక్రొత్త స్టాకు మీ కోసం

❖ బైబిల్స్ ❖ కీ చైన్స్ ❖ లాకెట్స్ ❖ స్టిక్కర్స్ ❖ లామినేషన్స్
❖ కంజర్స్ ❖ కాంగోస్ ❖ గిఫ్ట్ ఆర్టికల్స్ ❖ ప్రేయర్ ఆయిల్
❖ గ్లాస్, లైటింగ్, రేడియమ్ ఐటమ్స్ ద్రాక్షారసము, బ్రెడ్, గ్లాసులు, ట్రే లభించును

ప్రముఖ క్రైస్తవ సింగర్స్, సి.డి.లు, డి.వి.డి.లు, వి.సి.డి.లు, సినిమాలు, సాక్ష్యములు, చిన్నపిల్లల యాక్షన్ సాంగ్స్, ప్రముఖ రచయితల వ్రాసిన, పిల్లలకు, యౌవ్వనులకు, కుటుంబాలకు, సేవకులకు మరియు సంఘములు విశ్వాసములో బలపడుటకు ఆత్మీయ అభివృద్ధి చెందుటకు అవసరమైన పుస్తకములు,వస్తువులు లభించును.

లతా హాస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక, విశాఖ-26
వివరాలకు : 9542786220, 8978943534.

ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి

### ఈ నెల వాగ్దానం

భయపడక, సంతోషించి గంతులువేయుము, యెహోవా గొప్ప కార్యములు చేసెను.
- యోవేలు 2 : 21

RCF ద్వారా
బెస్ట్ విషస్
మీ కుటుంబికులకు
స్నేహితులకు,
శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు,
పెండ్లిరోజు వార్షికోత్సవం,
పదవీ విరమణ, విదేశీయానం
ఇంకా ఇతర శుభాకాంక్షలు
తెలియజేయుటకు
సంప్రదించండి :
సెల్: 9396235152.

బేతేల్ ప్రేయర్ మందిర్ వారు నిర్వహించు
రక్షణ సువార్త మహాసభలు 2015
మే MAY 3,4,5,6 (ఆది,సోమ,మంగళ,బుధవారములలో)
3, 4 తేదీలలో - A.K.C.కాలనీ ఎదురుగా
5, 6 తేదీలలో - మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక
క్వయిర్ : YOUNG REVIVALS Vizag
ప్రతీరోజు సా॥ 5.30 గం॥లకు
వాక్యోపదేశకులు :
బ్రదర్. ఎడ్వర్డ్ విలియమ్స్ గారు, అంతర్జాతీయ వర్తమానికులు
డా॥ రాజాబాబు పడమట గారు, ఎడిటర్, పరలోక కాంతి, డైరెక్టర్, గ్రేస్ గాస్పల్ టి.వి.ఛానల్
పాస్టర్. జీవన్ గారు, ఎడిటర్, రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి, మంత్లీ న్యూస్ పేపర్
ప్రేమతో ఆహ్వానించువారు : యంగ్ రివైవల్ under Bethel Prayer Mandhir

### లోపలి పేజీల్లో...

అన్వయించుకొనుట - 3లో
పరిశుద్ధవారము ప్రత్యేకత 4 లో...
చెవిటిది, గ్రుడ్డిది, మూగదియైన హెలెన్ కెల్లర్ విజయరహస్యం -5లో



వచ్చే సంచికలో...
వార్షికోత్సవ ప్రత్యేకతలు

### 4 వ వార్షికోత్సవ కృతజ్ఞతలు

దేవుని మహాకృపను బట్టి "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే ఈ మంత్లీ న్యూస్‌పేపర్‌ను 2011 వ సంవత్సరములో ప్రారంభించి అద్భుత రీతిలో నడిపించుటకు ప్రభువు చూపిన మహా కనికరమును బట్టి ప్రభువునకు కృతజ్ఞుడను. అలాగే పాఠకులు, ప్రకటనదారులైన మీరందరు ఆదరించి, ప్రేమించి, మాకు ప్రోత్సహించినందులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

గతము వలె ఇకపై కూడా పత్రిక కొరకు ప్రార్థించి, ప్రోత్సహించి, ఇంకనూ వేవేల కుటుంబములకు ఆశీర్వాదకరముగా నుండు నిమిత్తము సహకరించగలరని ఆశిస్తూ...

మీ ఎడిటర్ **జీవన్**



## మహిమ గల రాజు ఊరేగింపు

విశాఖపట్టణం న్యూస్ లింక్ :- యేసుక్రీస్తు ప్రభువు వారు అలనాడు ఖర్జూరపు మట్టలతో ఊరేగింపబడితే నేడైతే ఈత మట్టలతో ఆయా ప్రాంతాలలో ఊరేగించబడ్డారు. సంఘసభ్యులు, సండేస్కూల్ విద్యార్థులు, యౌవ్వనస్థులు కలిసి ఈత మట్టలను పూలతో అలంకరించి క్రమముగా వీధులలో, రోడ్లపైన దావీదు కుమారునికి జయం. హోసన్న హోసన్న అంటూ నినాదాలతో, సువార్త పాటలతో ప్రభువుని మహిమపరిచారు. అంతేగాక ప్రతి జంక్షన్‌లోను ఆగి యేసుక్రీస్తు ప్రభువు వారు ఎందుకు ఊరేగించబడ్డారో చెప్పుతూ ప్రజలకు అవసరమైన రీతిలో సువార్తను ప్రకటించారు. పై విధముగా **యునైటెడ్ చర్చి**, మల్కాపురం, **బేతేల్ ప్రేయర్ మందిర్**, ఎ.కె.సి.కాలని, **యునైటెడ్ క్రైస్ట్ చర్చ్**(ఎన్.ఎ.డి) వారు ఇంకా పలు సంఘాలు ఈ విధముగా చేసి దేవుని సువార్త ప్రకటించి, ప్రభువును మహిమ పరిచారు.

## మన ప్రభువు యేసు మరణించి తిరిగి లేచిన గొప్ప సంగతి (సువార్త) ఎంత మందికి చెప్పావు ?



మా ఆత్మీయ తల్లిదండ్రులైన
రెవ.డా॥యమ్.దేవదాస్ గార్కి
శ్రీమతి. సరోజిని దేవదాస్ గార్కి
మృత్యుంజయుడైన యేసుక్రీస్తు నామములో
**పునరుత్థాన శుభాకాంక్షలు**



మీ ఆత్మీయ కుమారుడు **జీవన్**

నశించిపోతున్న ఆత్మల పట్ల
భారముతో ఒక ప్రక్క
సంఘమును ఆత్మలతో
నింపుతూ,
"రియల్ క్రిస్టియన్‌ఫ్యామిలి"
అనే పత్రికను ప్రగతి పథములో
నడిపిస్తూ, మరొక ప్రక్క 20
మంది అనాథపిల్లలను పోషిస్తూ,
ఇంకను పలు పరిచర్యలలో
ముందుకు సాగిపోతున్న జీవన్‌కు,
పాఠకులకు, మన్నా సంఘ సభ్యులకు



రెవ॥ పి. పీటర్ & ఫ్యామిలి

**ఈస్టర్ శుభాకాంక్షలు**

మన్నా ఫుల్ గాస్పల్ మినిస్ట్రీస్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం.

Happy **EASTER** to all...

# STRINGS

AP's Biggest Exclusive Musical Instrumental Showroom

Enrich your Passion • Enrich your Passion •

## MUSIC, DANCE & PAINTING ACADEMY

**SUMMER CAMP @**
Rs.3000/- for 45 days
Batch Starts From 1st April
Admissions are in Progress.

**Highlights**

- Individual care and Quality Teaching is our Moto
- Training will be given by the professionals
- We Follow Easy Techniques & Hi-fi Teaching Methods
- Music instruments will be provided at the time of training
- Sunday Classes are also available
- We Teach Music & Dance for all Age Groups & Categories
- We Provide All Types of Music Inustruments & Accessories for Sale
- We Provide Best Service to all the Customers

**Our Sales and Services**

ACOUSTIC - ELECTRIC - BASS GUITARS - MANDOLINS - VIOLIN - KEYBOARDS - PIANOS - DRUMS
RHYTHM PADS - V- DRUMS - CONGO - BONGO - TABLA - DOLAK - AMPLIFIERS - PROCESSORS
STRANGERS - MICROPHONES - HEADPHONES - JBL EQUIPMENT &
All kinds of Accessories Available..... We deal with all Types of JBL & Harmon Equipment and Accessories

**We Teach Dance Classes to all House wives & Home Makers in the morning hours.**



#10-1-35/B,3rd floor, Parvathaneni Hills, Opp. Jos Allukas, CBM Compound,
Visakhapatnam-530003 Ph: 0891-2744419 Cell : 9704116711, 9440458446
Website : www.stringsvizag.com strings.shrutienterprises@gmail.com
stringsvizag

**Music Instruments We Teach**

GUITARS-ACOUSTIC
ELECTRIC
BASS
VIOLIN
KEYBOARD
DRUMS
RHYTHM PADS
TABLA
CONGO

**Dance Styles We Teach**

ZUMBA DANCE
WESTERN DANCE
CONTEMPORARY
HIP HOP
SALSA
FREE STYLE
AEROBICS

*Happy* **EASTER** to



*My*
MOM (Jaya),
DAD (Jeevan),
*My Dear* JC Home Friends,
*My Honesty* Young Revivals
& *My Honorable* Church Members

*From*
Joyson,
Joyce.

## అనాధులను చేర్చుకొనబడును



నిజముగా అనాథ పిల్లలను మీరు గుర్తించినట్లైతే,
అలాంటి వారిని జె.సి.హోమ్ లో చేర్చవచ్చు.

1. పూర్తిగా తల్లిదండ్రులు లేనివారు
2. తల్లిగాని, తండ్రిగాని లేకపోగా వారికి ఏ ఆదరణ లేనివారైతే
3. తల్లిదండ్రులు ఉండి కూడా పూర్తిగా నిష్ప్రయోజకులై పిల్లలకు కనీస వసతి లేకుండా రోడ్డున పడినట్లయితే
4. విద్యార్థులు జ్ఞానము గలవారై చదువులో ఉత్తీర్ణులై ఉండాలి చదవాలనే తపన ఉన్నవారికి మాత్రమే అవకాశం.

గమనిక : బాగా ఆచి తూచి ఆలోచించి సంపూర్ణ వివరములు తెలుసుకున్నాకే మమ్మును సంప్రదించండి. లేదంటే మీ, మా విలువైన సమయము వృధా అవుతుంది.

వివరములకు JESUS COMFORT HOME : 9391212027

JESUS COMFORT HOME — JC HOME — Regd. No. 2009/84

మా కోసం ప్రార్థిస్తూ సహకరిస్తున్న దైవసేవకులకు,
మా ప్రియమైన స్పాన్సర్స్‌కు, అభిమానులకు...

**ఈస్టర్ శుభాకాంక్షలు**

**పిల్లల నిత్య అవసరములు :** గ్రుడ్లు, రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥

**అవసరతలు :** ముఖ్యముగా ఈ సంవత్సర **స్కూల్ ఫీజులు** చెల్లించాల్సి ఉంది.
మీకు వీలైతే ఒక బాబు / ఒక పాప ఫీజును చెల్లించవచ్చు.

గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన ఇస్తే మంచిది.
మీకిష్టమైన ఏ వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల
మీదుగానే అందించవచ్చు. దయతో ప్రార్థించండి! వీలైతే సహకరించండి!!

**S. Nageswara Rao, A/c. No: 3061 2852 471,**
**S.B.I, B.H.P.V Branch, Visakhapatnam.**



(అనాధ ఆశ్రమములోని పిల్లలు)

# జీసస్ కంఫర్ట్ హోమ్

అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,
ఎ.కె.సి కాలని,మల్కాపురం.

**9396235152**
**9542786220**

యేసు జన్మించాడు, మరణించాడు, తిరిగి లేచాడు; మరి నీవు క్రీస్తులో జన్మించావా? పాపము విషయములో మరణించావా? బాప్తిస్మము ద్వారా తిరిగి జన్మించావా?




# అన్వయించుకొనుట

ప్రభువునందు నాకత్యంత ప్రియులైన REAL CHRISTIAN FAMILY కుటుంబ సభ్యులకు మన కొరకు పునరుత్థానునిగా తిరిగి లేచిన యేసయ్య నామములో **పునరుత్థాన శుభాకాంక్షలు** తో వ్రాయునది ఏమనగా

మన ప్రభువును రక్షకుడగు యేసు మనందరి కొరకు కన్య మరియ గర్భము నుండి ఉద్భవించి, కలువరి సిలువలో మరణయాగము చేసి, సమాధిని గెలిచి, మృత్యుంజయుడై, పునరుత్థానుడై తిరిగిలేచిన యేసుక్రీస్తు ప్రభువు వారు మనకు ఉంచిన మాదిరిని మనమును జ్ఞాపకము చేసుకొని ఆ ప్రకారము మనము కూడా జీవించినచో అది దేవునికి మహిమగాను, లోకులకు మాదిరిగాను, మనకు ఆశీర్వాదముగాను ఉంటుందని ఎరిగి ఆ ప్రకారము జీవించడము మేలైనది, దీవెనకరమైనది.

క్రీస్తును కల్గియున్న మనము కూడా ఆయన మన పాపముల నిమిత్తము సిలువ వేయబడితే మనము మన పాపముల విషయమై మరణము కావలసినవారమైయున్నాము. అలాగే ఇక ఆ పాపముల విషయములో సమాధి చేయబడి, ఆపై యేసు తిరిగి లేచినట్లుగానే మనమును నవ్యజీవితమును పొందుకొనినవారముగా, ఆయన మహిమా స్వరూపుడు గనుక మనమును ఆయన మహిమను పొందుకున్న వారమై, పునరుత్థాన శక్తిని పొందుకొన్నవారిగా జీవించవలసియున్నది. ఆ విధముగా చేసినచో ప్రభువునకు మహిమగాను, ఈ లోకమునకు మాదిరిగాను జీవించి ఆయన పునరుత్థాన శక్తిని చాటితే అప్పుడే ఈస్టర్ శుభాకాంక్షలకు అర్థము, పరమార్థముంటుంది.

జీవన్.


## మార్చి MARCH = అడర్ (ADAR) — యూదుల క్యాలెండర్

1. ఏడవ దినము - మోషే చనిపోయినందున ఉపమానము. ద్వితీ॥ 34:5
2. పదిహేనవ దినము - పారశీక దేశములోని యూదులనందరిని ఎస్తేరు రక్షించిన సందర్భముగా చేయబడిన పూరీము విందు దినము. ఎస్తేరు 9:26
3. ఇరువది మూడవ దినము - జెరుబ్బాబెలు యొక్క మందిర ప్రతిష్ఠిత విందు దినము. ఎజ్రా 6:16.

## ఏప్రిల్ APRIL = అబిబ్ (ABIB) లేదా = నిసాన్ (NISAN) — యూదుల క్యాలెండర్

**అబిబ్ (Abib) ('నిసాన్' (Nisan) అని కూడా పిలుతురు) - యూదుల పవిత్రమైన క్యాలెండర్ ప్రకారము సంవత్సరములో ఈ నెల మొదటిది. మన లెక్క ప్రకారము సుమారుగా ఇది ఏప్రిల్ నెల. ఈ అబిబ్ నెలలో ఏడు ముఖ్యమైన పండుగలు కలపు. అవి,**

| | | | |
|---|---|---|---|
| అ. | మొదటి దినము | - | అహరోను కుమారులైన నాదాబు, అబీహుల కొరకు ఉపవాస దినము. - లేవి॥ 10:1,2. |
| ఆ. | 10వ దినము | - | పస్కా బలిపశువును ఎన్నుకొను దినము. - నిర్గమ॥ 12:3. మిర్యాము కొరకు ఉపవాస దినము. - సంఖ్యా॥ 20:1. |
| ఇ. | 14వ దినము | - | పస్కా బలిపశువును సాయంకాలమందు బలి ఇచ్చెదరు. - నిర్గమ॥ 12:6,7. |
| ఈ. | 15వ దినము | - | పొంగని భక్ష్యములు తినవలసిన ఏడు దినములలో మొదటి దినము. - సంఖ్యా॥ 28:17. |
| ఉ. | 16వ దినము | - | ప్రధమ ఫలములు అర్పించు దినము. - లేవీ॥ 23:10. పెంతెకోస్తు పండుగకు ఏబది దినముల ముందు పంటకోత ప్రారంభమగు దినము. - లేవీ॥ 23:15. |
| ఊ. | 21వ దినము | - | పస్కా పండుగ ముగించబడు దినము మరియు పొంగని రొట్టెలు తినవలసిన ఆఖరి దినము. - లేవీ॥ 23:6. |
| ఎ. | 26వ దినము | - | యెహోషువ మృతికి జ్ఞాపకార్థముగ ఉపవాసము ఆచరించు దినము. - యెహోషువ 24:29. |




ఇందులో పాత్రలు .... రమేష్ -26 సం॥లు, శేఖర్ -27 సం॥లు, జాన్ -28 సం॥లు స్టేజి మీద రమేష్... శేఖర్లు ఉంటారు. బైబిలు సంచి భుజాన తగిలించుకొని... జాన్ స్టేజి మీదికి వస్తాడు.

**జాన్** :- నమస్తే... బ్రదర్స్.

**శేఖర్** :- ఓ ... మీరా! రండి... రండి... (హేళనగా) ఒరేయ్! రమేష్ మన జాన్ గారొచ్చారు

**రమేష్** :- (హేళనగా) ఓహో...మీరా... జాన్... దయచేయండి... దయచేయండి

**జాన్** :- మీరంతా బాగున్నారా బ్రదర్ ?

**రమేష్** :- ఓ...! మాకేం... బ్రహ్మాండంగా ఉన్నాం.

**శేఖర్** :- ఇంతకీ... ఇంత ఉదయాన్నే వచ్చారు. ఇంతకీ తమరొచ్చిన పనేంటో!?

**రమేష్** :- (హేళనగా) ఇంకేముందిరా శేఖర్.. పాత కేసెట్టే

**శేఖర్** :- పాత కేసెట్టా! అదేంటో కాస్త అర్థమయ్యేలా చెప్రా

**రమేష్** :- అబ్బ...బ్బ అదేరా! "మీరంతా పాపులు, మీరు పాపం చేసి దేవుని మహిమను పొందలేకపోవుచున్నారని" అంతేకదా జాన్

**జాన్** :- మౌనం...

**రమేష్** :- ఇంకా చెప్పాలంటే... "మీ పాపం పోవాలంటే యేసుని నమ్ముకోండి" అని

**శేఖర్** :- ఒరేయ్! రమేష్ మన జాన్ గారికంటే నువ్వే బాగా చెప్పావ్‌రా!

**రమేష్** :- నిజమా! అంత బాగా చెప్పానా?

**శేఖర్** :- ఔవున్రా రేపట్నుంచి నువ్వు కూడా ఓ బైబిలు పట్టుకొని బోధకెళ్లి పోవచ్చురా

**రమేష్** :- అంతేనంటావా.!?

**శేఖర్** :- అంతేగాని... మన జాన్ గారిలా మాత్రం.. తిరకాసు బోధ చెయ్యకురోయ్.

**రమేష్** :- తిరకాసు బోధ.. అంటే మన జాన్ గారు చేస్తున్నదంతా తిరకాసు బోధేనంటావా!?

**శేఖర్** :- లేకపోతే ఏంట్రా... మీ కుటుంబాన్ని.. నిన్ను బాగా ప్రేమించిన మీ తాతయ్య గారు ఓ శుక్రవారం రోజు చనిపోయారనుకో...

**రమేష్** :- ఆ ...

**శేఖర్** :- ఉదాహరణకురా ! ఆ శుక్రవారం రోజు మీరంతా సంతోషంగా ఉంటారా?

**రమేష్** :- సంతోషంగా ఉండటమేంట్రా... ఆ శుక్రవారం రోజున మా తాతగార్ని తలచుకుంటూ దుఃఖంగా విచారంగా ఉంటాం గాని...

**శేఖర్** :- కదా! మరైతే మన జాన్ గారి దేవుడు యేసుక్రీస్తు చనిపోయిన శుక్రవారం రోజు యే "సాడ్ ఫ్రైడే" లేక "బ్యాడ్ ఫ్రైడే" అనక "గుడ్ ఫ్రైడే" అని "మంచి శుక్రవారం" అంటారేంట్రా ! ? ? ?

**రమేష్** :- (ఆలోచనగా) ఔవున్రోయ్ శేఖర్... నువ్వన్నట్టు మన జాన్ గార్ది అంతా తిరకాసు భోదేరా! (జాన్ వైపు తిరిగి) నువ్వేమంటావ్ జాన్..

**జాన్** :- ఈ సందేహం మీకే కాదు, ప్రపంచంలో చాలా మందికి ఉంది. కాని... యేసుక్రీస్తు సిలువ మీద చనిపోయిన రోజు సమస్త మానవాళికి పాప విమోచన దినం. ఎందుకంటే మానవుడు జన్మతా పాపి. అని బైబిల్ గ్రంథం చెప్తుతుంది. మనం ఈలోకంలో జన్మించిన తరువాత అనేక పాపములు చేసి... శాపమును తెచ్చుకుని నరకానికి పోవల్సినవారమైయున్నాము. కాని దేవాది దేవుడైన యేసుక్రీస్తు పరలోకమునుండి భూలోకమునకు వచ్చి మానవాళి యొక్క సమస్త పాపములను ఆయన మీద మోసుకొని, నీ నిమిత్తం నా నిమిత్తం సమస్త మానవాళిని.. పాపము శాపము నుండి విముక్తులుగా చేయుటకు సిలువ వేయబడి.. సిలువపై ఆయన రక్తము చిందించి. సర్వమానవాళిని రక్షించిన దినం.. ఆ శుక్రవారం దినం అందుకే... ఆరోజు... "గుడ్ ఫ్రైడే" అని "మంచి శుక్రవారం" అని అంటారు.

**రమేష్** :- ఆ.. ఆలాగా గుడ్ ఫ్రైడే వెనుక ఇంత మహత్తరమైన త్యాగం ఉందన్నమాట.

**జాన్** :- ఔను బ్రదర్

**శేఖర్** :- ఒరేయ్ రమేష్! మన జాన్ గారు చేస్తున్నది తిరకాసు బోధ అనుకున్నాను. కాని అది ఏమాత్రం తిరకాసు కాదురా...

**రమేష్** :- ఔవున్రా శేఖర్... మన జాన్ గారు చేస్తున్నది ఇప్పుడర్థమైంది. లోక కళ్యాణార్థం చేస్తున్న.. సువార్త బోధ... సాడ్ ఫ్రైడే, బ్యాడ్ ఫ్రైడే కాదు, ఇది గుడ్ ఫ్రైడే అని.

**రమేష్** :- మమ్మల్ని క్షమించు జాన్... తెలిసి తెలియక అజ్ఞానంతో నిన్ను కించపరుస్తూ హేళనగా మాట్లాడాం..

**శేఖర్** :- ఔను జాన్... నేటికి ఒక నిజాన్ని తెల్సుకున్నాము.. మా కొరకు సిలువలో మరణించిన ఆ యేసుప్రభువు దగ్గర పాపాలు ఒప్పుకొని ఈ గుడ్ ఫ్రైడే నుండి ఆరాధిస్తాం.

**జాన్** :- చాలా సంతోషం.. మిమ్మల్ని మనందర్ని ఆ ప్రభువే కాపాడి రక్షిస్తాడు.

**శేఖర్** :- ఇది బ్యాడ్ ఫ్రైడే మాత్రం కాదని తెలుసుకున్నాం

స్ఫూర్తి చిహ్నం అనే క్రైస్తవ నాటిక 19.04.2000 న రేడియోలో ప్రసారం చేయబడినది. దాని నుండి తీసిన ఒక భాగమే, పై నాటికలోని భాగము.

**కె.కె.మూర్తి**
యునైటెడ్ క్రైస్ట్ చర్చి,
విశాఖపట్టణం.



**క్రీస్తు నీ కొరకు పడిన శ్రమల కంటే నీవు పడుతున్న శ్రమలు ఎక్కువా ?**

# పరిశుద్ధ వారము

## స్పెషల్ ఫర్ ఫ్యామిలి ....

దేవుడు ఆదిలో ఆరు దినములలో సమస్తము సృష్టించి ఏడవ దినమున తన పని అంతటి నుండి విశ్రమించెను. దానికి సాదృశ్యమే పరిశుద్ధవారము. ఆరు దినములలో తన కప్పగించిన పనిని విమోచన కార్యము ముగించి ఏడవ దినమున విశ్రమించెను. **పరిశుద్ధవారము మట్టల ఆదివారమున ప్రారంభించబడి ఏడవ దినము శనివారము కనిపెట్టుకొను దినము వరకు.**

పరిశుద్ధవారములోని ముఖ్య ఘటనలు

**" మార్కు సువార్త నుండి ధ్యానము "**

1. **ఆదివారము** : మట్టలాదివారము లెంటుకాలములో 6వ ఆదివారము – పరిశుద్ధవారము ప్రారంభము. **"వారు యెరూషలేమునకు సమీపించి" – మార్కు 11:1.**
   యేసు విజయోత్సవముతో యెరూషలేము ప్రవేశము ఖర్జూరపు మట్టలతో ఆహ్వానము సాయంత్రం బేతనీకి తిరిగి వచ్చిరి. – మార్కు 11:7–11.
2. **సోమవారము** : **"మరునాడు వారు" – మార్కు 11:12**
   ఫలించని అంజూరపు చెట్టు శపింపబడుట – మార్కు 11:12–14
   దేవాలయమును శుద్ధీకరించుట నా మందిరము ప్రార్థనా మందిరము అనబడును
   ప్రధాన యాజకుల ఆగ్రహము – మార్కు 11:15–17
3. **మంగళవారము** : **"ప్రొద్దున వారు" – మార్కు 11:20**
   అంజూరపు చెట్టు వేళ్లు మొదలుకొని యెండియుండుట చూచిరి. – మార్కు 11:20
   మెస్సయ్యగ ప్రకటించుకొనుట – మార్కు 11:27
   శాస్త్రులు పరిసయ్యులు ప్రశ్నలకు సమాధానములు – మార్కు 12:13–34
4. **బుధవారము** : **"పులియని రొట్టెల పండుగకు ముందు రెండవ దినము" – మార్కు 14:1**
   బేతనియలో సీమోను ఇంట ఒక స్త్రీ అచ్చజటామాంసి అత్తరు తలమీద పోసి యేసును అభిషేకించుట. పాదములు కడిగి పాదములకు అత్తరు పూయుట. – మార్కు 14:3–9
   యేసు ప్రభు తాను విడిచి వెళ్ళనైయున్న శిష్యులు, అనుచరులు, తన్ను నమ్మినవారిని గురించి విజ్ఞాపన ప్రార్థన – యోహాను 17 వ అధ్యాయం
5. **గురువారము** : **"పులియని రొట్టెల పండుగలో మొదటి దినము" – మార్కు 14:12**
   ప్రభు భోజన సంస్కారమను నియమము
   ముఖ్యమైన ఆజ్ఞ తెలుపుట – యేసు శిష్యుల పాదములు కడుగుట – పస్కాను మేడగదిలో భుజించుట – ప్రభు భోజన సంస్కారమను నియమము – యేసు ప్రభువు అప్పగింపబడుట – తీర్పులు.
6. **శుక్రవారము** : **"సిలువ యజ్ఞం – వధింపబడిన దేవుని గొఱ్ఱెపిల్ల"**
   యేసుని సిలువవేయుట సప్త సూక్తులు
   శుభ శుక్రవారమునాడు ప్రతీ 3 గం॥లకు జరిగిన సంఘటనలు

| | | | |
|---|---|---|---|
| **06.00 am** | : | "ఉదయము కాగానే" | – మార్కు 15:1 |
| **09.00 am** | : | "పగలు తొమ్మిది గంటలాయెను" | – మార్కు 15:25 |
| **12.00 noon** | : | "మధ్యాహ్నము మొదలుకొని" | – మార్కు 15:33 |
| **03.00 pm** | : | "మూడు గంటలకు" | – మార్కు 15:34 |
| **06.00 pm** | : | "సాయంకాలమైనప్పుడు" | – మార్కు 15:42 |



HOLY WEEK

**ఆదివారము : యేసుప్రభు పునరుత్థాన దినము "ఈస్టర్"** "విశ్రాంతి దినము గడిచిపోగానే ఆదివారమున పెందలకడ" – మార్కు 16:12,9



**G.S.SEVAKAR**
**Advisory Board Member, United Christ Church**

**గమనిక :** ఈస్టర్ మరియు 4వ వార్షికోత్సవం సందర్భముగా కొన్ని ఆర్టికల్స్ ఈ మాసములో ఇవ్వలేకపోయాము. వచ్చే మాసము నుంచి కొనసాగించబడతాయి. దయతో ప్రార్థించండి.

నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను.

# THE JESUS BLOOD BANK



ఒక మనిషి భువిపై జీవించాలి అంటే జీవము అనగా ప్రాణం అవసరం. అయితే ప్రాణం ఏమైయున్నది. అంటే రక్తమే ప్రాణమని మనకు తెలుసు. కాని ఆ రక్తము లేక ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు తెలుసా? ఎలా అంటే అకస్మాత్తుగా యాక్సిడెంట్స్‌కు గురై లేదా ఇంకేవైనా కారణాల వలన కొందరి జీవితాల్లో బ్లడ్(రక్తము) కరువై ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది. ఆ విలువైన ప్రాణాలు కోల్పోకుండా ఆ ప్రాణాలను కాపాడుకోవాలంటే మంచి పనికి నీవు నేను పూనుకోవాలి.

ఎందుకంటే ప్రపంచ ప్రజలందరి ప్రాణాలను రక్షించుట నిమిత్తము ప్రపంచములోనే **మొట్టమొదటి బ్లడ్ డోనర్**గా నిలిచినా యేసుక్రీస్తు ఆయనను పోలి మనము కూడా మన ప్రజల కొరకు సహాయపడు నిమిత్తము మనలో నున్న బ్లడ్‌ను రక్తమును డోనేట్ చేసి కనీసం ఒక ప్రాణాన్నైనా పోసి ప్రాణదాతలుగా మారుదాము.

**నీవు చేయాల్సింది :** నీకిష్టమైతే నీవు ఆరోగ్యముగా ఉన్నప్పుడు నీ శరీరములో నీకు ఉండాల్సిన దానికన్నా ఎక్కువగా ఉన్న రక్తమును తీసి బ్లడ్ బ్యాంక్‌లో స్టోర్ చేస్తారు. దానిని అవసరమైన వాళ్ళకు అందించి వాళ్ళకు నీ ద్వారా ప్రాణం పోస్తారు.

ఇది చదివి నిర్ణయము తీసుకున్న నీవు వెంటనే నీ పేరు, వయస్సు, బ్లడ్ గ్రూప్, కాలేజ్, జాబ్ వివరాలను వెంటనే **SMS (or) Facebook (or) Phone** ద్వారా తెలియజేసి **"Blood Donor"** గా మారి మదిరి చూపించు.

**గమనిక :** ఇయ్యుడి అప్పుడు మీకియ్యబడును అన్న వాక్య ప్రకారము – నేడు నీవిస్తే రేపు అది నీకే ఉపయోగపడవచ్చు. ఏది విత్తుతామో అదే కోస్తామన్న సంగతి జ్ఞాపకముంచుకొని ముందడుగు వేయుము. ఇది నీ కుటుంబికులకు, బంధువులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఎంతో ఖచ్చితముగా ఆశీర్వాదకరముగా ఉంటుంది.




**క్రీస్తు సిలువకు అప్పగించిన వారిని సైతం క్షమించాడు. మరి నీవు నీ శత్రువును క్షమించగలిగావా ?**

# 'యూ'త్ ఫైర్ YOUTH FIRE

## ప్రతి యువత మరియు ప్రతివారు చదవాల్సిన అద్భుత జీవితం

## అంధత్వానికి అందమైన నిర్వచనాన్ని ప్రపంచానికి అందించిన చెవిటిది, గ్రుడ్డిది, మూగదియైన హెలెన్ కెల్లెర్

ప్రపంచ ప్రముఖులు మొదలు సాధారణ మేధావుల వరకు తమ వ్యక్తిగత లైబ్రరీలలో దాచుకొనే పుస్తకం "The Story of my Life" నుండి క్లుప్తంగా విషయాలను ఏరికూర్చి ప్రచురిస్తున్నాం. "సాధారణ మనుష్యులు కలలో కూడా ఊహింపశక్యంగాని దౌర్భాగ్యమైన జీవితాన్ని గడిపి, చివరకు ప్రపంచ మేధావుల నీరాజనాలందుకొన్న హెలెన్ కెల్లెర్ జీవితం మనందరకు ముఖ్యంగా తమకున్న కష్టాలను భూతద్దంలో చూచుకొని బెంబేలెత్తిపోయి ఎందుకూ పనికిరాని వైరాగ్యాన్ని మాట్లాడుతూ తమ కష్టాలకు సమాప్తి ఈలోకంలో లేదు అని నిర్ధారణకొచ్చే నేటి యువతరానికి ఆమె జీవితం కనువిప్పు కాగలదు" అని ఎన్నో సమయాలల్లో ఎందరో ప్రముఖులు ఉద్ఘాటించడం కెల్లెర్ తన జీవితంలో అనుభవించిన నరకయాతనకు నిదర్శనం. దీని ద్వారా స్ఫూర్తి పొంది కొందరైనా తమ "మనస్సాక్షి"కి పని పెడతారని ప్రచురిస్తున్నాము.

అంధురాలు, చెవిటిదీ అయిన ఆ పుస్తక రచయిత్రి కెల్లెర్ గురించి జాగ్రత్తగా చదవండి.

"మీరెప్పుడైనా దట్టమైన మంచులో సముద్రాన్ని చూసారా? ఒక 'తెల్లటి' చీకటి మీ చుట్టూ కప్పేసినట్లు వుంటుంది. అలాంటి అస్పష్టమైన అయోమయం లోంచి ఒక ఓడ, ఒడ్డుకి రావటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. అటువంటి ఓడ తెచ్చే కబురు కోసం తీరాన నిలబడి ఎదురు చూస్తున్నదానిలా, నా చదువు ప్రారంభానికి ముందు వేచివున్నాను...'


1880 లో పుట్టిన హెలెన్ కెల్లెర్ పద్దెనిమిది నెలల వరకూ అందరు పిలల్లగే వుండేది. నడవటం, మాట్లాడటం, ఆసక్తి వగైరా అంతా మామూలే. కానీ ఆ అందమైన బాల్యం తాలూకు కల క్రమక్రమంగా అస్పష్టమైంది. ఒక సంతోషం, శూన్యంలోకి ప్రయాణం చేసింది.

**"ఒక వర్షర్తువులోని చినుకు - అందమంతా కలిసి - గ్రీష్మకాలపు వేసవికి, మాడిపోయినట్టు, ఒక పర్జన్య ఘోష నా చెవుల్నీ ఒక సుడిగాలి దుమ్ము నా కళ్ళని కమ్మేసింది. క్రమక్రమంగా నా కనుల ముందు నుంచి వెలుగు, నా చెవుల నుంచి శబ్దమూ దూరమైపోయాయి."** ఏడాదిన్నర వయసులో వచ్చిన విషజ్వరం ఆ పాప చూపుని, వినికిడిని దూరం చేసింది. ఆమె ఆ రోజుల్ని తిరిగి గుర్తుచేసుకుంటూ వుంటుంది.

**"ఒక అర్ధరాత్రి మెలకువ వచ్చింది. కనుల ముందు దృశ్యాలు అస్పష్టంగా కనపడసాగాయి. నాకేమీ అర్థం కాలేదు. రోజులు గడుస్తున్న కొద్దీ... చీకటితో స్నేహం పెరిగేకొద్దీ.. నాకు వాస్తవం అర్థమవసాగింది. నేను చెవిటిదాన్ని, మూగదాన్ని, గ్రుడ్డిదానను అయిపోయానని..."**

నిజానికి, చెవుడు, మూగ అన్న రెండు పదాలు వుంటాయని ఆ చిన్న వయసులో ఆమెకి తెలీదు. ఆ విధంగా అయిదు సంవత్సరాలు గడిచాయి. సంజ్ఞలతోనే జీవితం గడచిపోతుంది. తన చుట్టూ వున్నవారు దాహం వేసినా, ఆకలేసినా తనలా చేతివేళ్ళు ఉపయోగించరనీ, నోటిని, శబ్దాన్ని ఉపయోగిస్తారని, వాటిని మాటలంటారని ఆమెకి క్రమంగా అర్థమైంది. మనుష్యులు 'శబ్దం' చేయవచ్చని తెలుసుకుంది. అయితే 'శబ్దం' అంటే మాత్రం ఏమిటో తెలీదు.

**"సంభాషిస్తోన్న ఇద్దరు మనుష్యుల మధ్య నిలబడి వారి పెదవుల్ని వేళ్ళతో స్పర్శించినప్పుడు, అవి కదలటాన్ని గ్రహించాను. నా చాలా చాలా చిన్నప్పటి గతం మసక మసగ్గా గుర్తొచ్చింది. కానీ వారి పెదాలు ఏ శబ్దాన్ని బహిర్గతం చేస్తున్నాయో తెలియలేదు. నేను కూడా అదే విధంగా శబ్దాన్ని (?) సృష్టించటానికి ప్రయత్నం చేసాను. ఫెయిల్ అయ్యాను. నా ఓటములు విస్ఫోటనాలు నాకు చాలా వేదన కలిగించేవి. ఒక అదృశ్య శక్తి నన్ను రెండు కబంధ హస్తాల మధ్య నలిపివేస్తున్నట్లు, అందులోంచి స్వేఛ్ఛ పొందటానికి**




**నేను గింజుకుంటున్నట్లు అనుభూతి కలిగేది."**

హెలెన్ కెల్లెర్ ఆరో ఏట, ఆమె తల్లిదండ్రులు హెన్నె సల్లివాన్ అనే ఆమెని తమ కూతురుకి సంరక్షకురాలిగా నియమించారు. రెండ్రోజులు తరువాత ఆమె, కెల్లెర్ చేతిలో ఒక బొమ్మ వుంచి, చేతి వేళ్ళని D-O-L-L గా అమర్చి ఆ చిన్న పాపతో సంభాషించటానికి ప్రయత్నించింది. ఆ విధంగా మొట్టమొదటిసారి ఆ పాపకీ ప్రపంచానికీ మధ్య ఒక సంబంధం ఏర్పడటానికి మొదటి విత్తనం చల్లబడింది. ఇదంత చిన్న విషయమేమీ కాదు. ఈ లోకంలో చెవిటి, మూగ వుంటారు. వారు చూడగలరు. లేదా గుడ్డి వారుంటారు. వారు వినగలరు. కానీ గుడ్డి, చెవుడు వున్నవారు ప్రపంచంతో ఏ విధంగా సంబంధం ఏర్పరచుకోగలరు? చెవి, కన్ను లేకపోతే అసలు కమ్యూనికేషన్‌కి దారి ఎక్కడుంది? జ్ఞానం ప్రవేశించాలంటే ఒక మార్గం వుండాలి కదా! నోరు, ముక్కు జ్ఞానాన్ని గ్రహించలేవు. పంచ జ్ఞానేంద్రియాల్లో మిగిలింది ఒక్కటే చర్మం.

అవును చర్మం! దానితో ఎందుకు ప్రయత్నించకూడదు?

ఆ విధంగా, తన చేతిలో వున్న మెత్తటి పదార్థాన్ని స్పృశిస్తూ, నాలుగుసార్లు వేళ్ళు తిప్పటం ద్వారా బొమ్మని D-O-L-L అని మనుష్యులు 'పిలుస్తారని' (?) ఆ పాప తొలిసారి గ్రహించింది. చర్మం ద్వారా ప్రపంచాన్ని చూడటానికి ఒక ఆరేళ్ళ పాప చేస్తున్న అద్భుత ప్రయోగానికి తొలి ప్రయత్నం అది!.

ఆ తరువాత కెల్లెర్‌ని ఒక నీటిపంపు దగ్గరకు తీసుకు వెళ్ళింది హెన్నె సల్లివాన్ 'ఆమె టీచర్ గైడ్ ఫిలాసఫర్'. చేయి చాచమని చెప్పి నీటిని వదలింది. మరో అరచెయ్యి మీద **Water** అని వ్రాసింది.

**"ఆ క్షణం నా మనసు చుట్టూ వున్న మిస్టరీ విడిపోతున్నట్లు అనిపించింది. ఒక లాంగ్వేజి, ఒక కమ్యూనికేషన్ మిస్టరీ, మనిషికి మనిషికి మధ్య వుండే సంబంధాల్నీ బంధుత్వాల్నీ కలిపే వివిధ వస్తువులూ, వాటికి మనుష్యులు పెట్టుకునే పే..ర్లూ.. ఎక్కడో పారేసుకున్న ఒక జ్ఞాపకం, స్మృతి పుటల్లోంచి పునర్జీవనం పొంది తిరిగి వచ్చిన అనుభూతి కలిగింది. Water అంటే నా చేతి మీదికి చల్లగా జారుతున్న అద్భుతమైన 'ఏదో'..."**

కెల్లెర్ ఆ తరువాత చేతుల్తో స్పృశించి, పరిమళాన్ని గ్రహించి ప్రపంచాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించింది. అడవుల మధ్య చెట్లు, మట్టి వాసన, ప్రతి వస్తువుకీ ఒక అస్థిత్వం, ప్రతి వస్తువుకీ ఒక పేరూ వుంటాయని గ్రహించింది. చేతివేళ్ళ భంగిమలు మార్చటం ద్వారా, ఒక్కొక్క నామవాచకానికీ ఒక్కోపేరు ఆపాదించటంలో అమితమైన ఆనందాన్ని ఆస్వాదించసాగింది. అదొక అపురూపమైన అనుభవం. చిన్న పిల్లలు ఎంతో సులభంగా, మామూలుగా చూసీ, వినీ, పెద్దల్నుంచి తెలుసుకొని గ్రహించగలిగే సాధారణ విషయాన్ని కూడా ఎంతో కష్టపడి, అంతర్ చక్షువుతో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించింది. వస్తువుల సంగతి సరే. విభక్తుల సంగతి? విశ్లేషణాల సంగతి? సంధుల సంగతి? సమాసాల సంగతి? భావోద్వేగాలూ, స్పందనలు, అనుస్పందనలు, ప్రకృతి వర్ణనలూ... అంతే కాదు. రెండు వేర్వేరు అర్థాలనిచ్చే పదాల్ని కలిపే లింకులూ... అన్నిటినీ టీచర్ నేర్పింది. ఒక విదేశీయుడు, తర్జుమాదారు సహాయంతో తెలియని దేశంలో తిరుగాడినట్టు, ఈ మానవ ప్రపంచమనే పరాయి దేశాన్ని ఆమె 'తన' భాషలోకి అనువాదం చేసుకుంది. 1887 క్రిస్టమస్ రోజున, అప్పటివరకూ 'శెలవు దినం' అంటే ఏమిటో తెలియని హెలెన్ కెల్లెర్ తన కుటుంబాన్ని జీవితంలో మొట్టమొదటిసారి 'మెర్రీ క్రిస్టమస్' సంజ్ఞతో నిద్రలేపగలిగినది. అది అపూర్వమైన రోజు.

ఆ తరువాత ఎనిమిదేళ్ళ వయసులో తన మొట్టమొదటి చరిత్ర పాఠాన్ని 'చేతి సంజ్ఞలతో చెవిటి, గుడ్డి అమ్మాయి దవడ, పెదవులు, నాలుక పొజిషన్‌ని స్పృశిస్తూ, తను కూడా అలాంటి శబ్దాన్ని బహిర్గత పర్చటానికి ప్రయత్నించింది. ఒక మంచు శిఖరం మీద నుంచి అవలాంచీ జారినట్లు ఆమె స్వరం నుంచి మొదటిసారిగా బయటకు వచ్చిన వాక్యం - "ఇక్కడ వేడిగా వుంది కదూ" **"అదొక అనిర్వచనీయ అనుభవం. నా ప్రపంచాన్ని నేను గెలిచిన అనుభూతి, నాకు నా మాటలు వినపడలేదు. తాము మాట్లాడే మాటలు మనుష్యులకి వినపడతాయో లేదో నాకు తెలీదు. కానీ నా మాటలు అవతలి వారికి వినపడుతున్నాయని, దానికి గుర్తుగా నా భూజాల మీద అభినందన పూర్వక చేతి స్పర్శ తట్టినప్పుడు, నా చేతివేళ్ళ పని తగ్గిపోయిందన్న ఆనందం అపూర్వం".**

1894లో హెలెన్ కెల్లెర్ కల నిజమైంది. కేమ్‌బ్రిడ్జ్ స్కూల్లో చెవిటి వారి కోసం స్థాపించబడిన క్లాసులో చదివి, ఆ తరువాత ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ కాలేజీలో ప్రొఫెసర్ పాఠం చెబుతూ వుండగా, ప్రక్కన కూర్చున్న సల్లివాన్ 'తమ' భాషతో ఆ పాఠాన్ని అనువదిస్తుండగా, లెక్కలు, చరిత్ర, ఫిజిక్స్, జర్మన్ నేర్చుకుంది. ఆమె పరీక్ష పేపర్లు దిద్దటానికి (?) కష్టపడే ఎగ్జామినర్లు అభ్యంతరపెట్టారు. తెలియని విమర్శకులు 'ఇదంతా నాటకం' అని కొట్టిపడేసారు. అన్ని కష్టాల్నీ అధిగమించి ఆమె చదువు పూర్తి చేసింది.

1902లో ఆమె నవల విడుదల అయింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కాపీలు అమ్ముడుపోయాయి. ఆమె గుడ్డిదనీ, చెవిటిదనీ సానుభూతితో ఎవరూ పుస్తకాన్ని చదువలేదు. ఒక ప్రపంచాన్ని వేరే దృష్టితో ఎలా చూడవచ్చో, కనులూ, చెవులూ వున్నవారి కన్నా అందంగా ఈ లోకాన్ని ఎలా దర్శించవచ్చో, ఆహ్లాదంగా చిత్రీకరించబడిన పుస్తకం అది. ఆ తరువాత ఆమెకు పెద్ద పెద్ద రచయితల, సైంటిస్టులతో చర్చించే వీలు కలిగింది. అలెగ్జాండర్ గ్రాహమ్ బెల్, కవి జాన్‌గ్రీన్ లీఫ్ లాటి వారితో పరిచయం అయింది.


పద్దెనిమిది నెలల బాల్యపు వయసులో కమ్మిన చీకటి నుంచి ఆమె ఆ విధంగా బయటకి రాగలిగింది. 'నా జీవిత గాథ' పుస్తకంలో కొన్ని వాక్యాలు ఈ విధంగా వుంటాయి.

"నిద్రకు మెలకువకూ తేడా తెలియని స్థితిలో... నా చుట్టూ ప్రపంచం ఇంకా శయనిస్తోందో.. లేచి హడావుడి పడుతోందో గుర్తించలేని అనుభూతి రాహిత్యంతో నేను మేల్కొంటాను. ఒక్కొక్కసారి భరించలేనంత ఒంటరితనం నన్ను వెలుగు నుంచీ, సంగీతం నుంచీ, ఆనందం నుంచీ దూరంగా లాక్కెళ్ళి ఒంటరిదాన్ని చేసి తన రక్కసి కౌగిలిలో బంధిస్తుంది.

అప్పుడు నేను, ఇతరుల కళ్ళల్లో కనపడే వెలుగునీ, వారి చెవుల్లో ప్రకృతి వినిపించే సంగీతాన్ని, వారి పెదవులపై కదలాడే చిరునవ్వునీ నా స్వంతం చేసుకుంటాను..."

హెలెన్ కెల్లెర్ మంచి భక్తిశ్రద్ధలు గల క్రైస్తవురాలు కావటం విశేషం. "ఏవో కొన్ని లోపాలు దేవుడు నాకు పెట్టినా అంతకు పదింతల జ్ఞానాన్ని నాలో కలిగించినా యేసయ్యకు నేను ఋణస్తురాలను".. ఇవి చివరగా ఆమె చనిపోతున్న సమయంలో హెలెన్ కెల్లెర్ తన వ్యక్తిగత డైరీలో వ్రాసుకున్న చివరి మాటలు.

............ oooo ..............



రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పాఠకులకు
క్రైస్తవ నాయకులకు, సేవకులకు,
క్రైస్తవ ప్రియులందరికి,
యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం విశ్వాసులందరికి
ఈస్టర్ శుభాకాంక్షలు
పాస్టర్.జోసఫ్.కె.రంగారావు
యేసు క్రీస్తు ప్రార్థనా మందిరం
పెద్దగంట్యాడ ,విశాఖపట్నం

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
పాఠకులకు, మా తల్లి దండ్రులు
వినోద్ కమార్, కల్పన గార్లకు మరియు
జె.సి. హోమ్ పిల్లలకు
ఈస్టర్ శుభాకాంక్షలు




GRACE
GOSPEL TV Channel
TV ఛానల్ పరిచర్యలో
✦ DTP ✦ ఫొటోషాప్ ✦ షూటింగ్
✦ ఎడిటింగ్ అనుభవము కల్గిన యువకులు కావలెను.
✦ అనుభవము లేనివారైతే ట్రైనింగ్ ఇవ్వబడును.
✦ పరిచర్యాశక్తి ✦ రక్షణానుభవము
✦ డిగ్రీ, ఆపై చదువు వుండాలి.
✦ చక్కని జీతముతో పాటు బోర్డింగ్, లాడ్జింగ్ ఫ్రీ.
✦ లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆశక్తి గలవారు సంప్రదించండి
8297465777, 9705244477.

# యేసుక్రీస్తు సిలువ మరణ ప్రవచనాలు - వాటి నెరవేర్పు

1 వ పేజి తరువాయి భాగం...

వాడప్పటినుండి ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను. **-మత్తయి 26:14-16.**

**ప్రభువును అమ్మిన సొమ్ముతో కుమ్మరి వాని పొలము కొనుట :**

**ప్రవచనం :** యెహోవా - యెంతో అబ్బురముగా వారు నాకేర్పరచిన క్రయధనమును కుమ్మరికి పారవేయుమని నాకు ఆజ్ఞ ఇయ్యగా నేను ఆ ముప్పది తులముల వెండిని తీసికొని యెహోవా మందిరములో కుమ్మరికి పారవేసితిని. **-జెకర్యా 11:13**

**నెరవేర్పు :** అప్పుడాయన అప్పగించిన యూదా, ఆయనకు శిక్ష విధింపబడగా చూచి పశ్చాత్తాపపడి, ఆ ముప్పది వెండి నాణెములు ప్రధాన యాజకులయొద్దకును పెద్దల యొద్దకును మరల తెచ్చి - నేను నిరపరాధరక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను. వారు - దానితో మాకేమి? నీవే చూచుకొనుమని చెప్పగా అతడు ఆ వెండి నాణెములు దేవాలయములో పారవేసి, పోయి ఉరిపెట్టుకొనెను. ప్రధాన యాజకులు ఆ వెండి నాణెములు తీసికొని - ఇవి రక్తక్రయధనము గనుక వీటిని కానుకపెట్టెలో వేయతగదని చెప్పుకొనిరి. కాబట్టివారు ఆలోచన చేసి వాటినిచ్చి, పరదేశులను పాతి పెట్టుటకు కుమ్మరి వారి పొలము కొనిరి. **- మత్తయి 27:3-7.**

**ప్రభువును అప్పగించిన ఇస్కరియోతు యూదా మరణించుట :**

**ప్రవచనం :** వాని బిడ్డలు తండ్రిలేనివారవుదురు గాక, వాని భార్య విధవరాలగును గాక. **-కీర్తన 109:9.**

**నెరవేర్పు :** అప్పుడాయన అప్పగించిన యూదా, ఆయనకు శిక్ష విధింపబడగా చూచి పశ్చాత్తాపపడి, ఆ ముప్పది వెండి నాణెములు ప్రధాన యాజకులయొద్దకును పెద్దల యొద్దకును మరల తెచ్చి - నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను. వారి-దానితో మాకేమి? నీవే చూచుకొనుమని చెప్పగా అతడు ఆ వెండి నాణెములు దేవాలయములో పారవేసి, పోయి ఉరిపెట్టుకొనెను. **-మత్తయి 27:3-5.**

సహోదరులారా, యేసును పట్టుకొనిన వారికి త్రోవ చూపిన యూదాను గూర్చి పరిశుద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసియుండెను. అతడు మనలో ఒకడుగా ఎంచబడినవాడై యీ పరిచర్యలో పాలుపొందెను? ఈ యూదా ద్రోహమువలన సంపాదించిన రూకలనిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందుగాపడి నడిమికి బద్దలైనందును అతని పేగులన్నియు బయటికి వచ్చెను. **-అపో.కా॥ 1:16-18.**

**ఇస్కరియోతు యూదా ఉద్యోగం వేరొకరికి ఇవ్వబడుట :**

**ప్రవచనం :** వాని జీవిత దినములు కొద్దివగును గాక, వాని ఉద్యోగము వేరొకడు తీసికొనును గాక. **-కీర్తన 109:8.**

**నెరవేర్పు :** అప్పుడు వారు యూస్తు అను మారు పేరుగల బర్సబ్బా అనబడిన యోసేపు, మత్తీయ అను ఇద్దరిని నిలువబెట్టి ఇట్లని ప్రార్థన చేసిరి - అందరి హృదయములను ఎరిగియున్న ప్రభువా, తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన యీ పరిచర్యలోను అపొస్తలత్వములోను పాలుపొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనిన వానిని కనబరచుమనిరి. అంతట వారు వీరినిగూర్చి చీట్లువేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను గనుక అతడు పదునొకండుమంది అపొస్తులులతో కూడ లెక్కింపబడెను. **-అపో.కా॥ 1:23-26.**

**ప్రభువు దిక్కులేనివాడగుట :**

**ప్రవచనం :** మేలునకు ప్రతిగా నాకు కీడు చేయుచున్నారు, నేను దిక్కులేనివాడనైతిని. **-కీర్తన 35:12.**

**నెరవేర్పు :** వారు ఆయన మీద పడి ఆయనను పట్టుకొనిరి... అప్పుడు వారందరు ఆయనను విడిచి పారిపోయిరి. **-మార్కు 14:46,50.**

**ప్రభువు స్నేహితులు ఆయనను విడిచి వెళ్ళుట :**

**ప్రవచనం :** నా స్నేహితులును, నా చెలికాండ్రును నా తెగులు చూచి యెడముగా నిలుచుచున్నారు. నా బంధువులు దూరముగా నిలుచుచున్నారు. **-కీర్తన 38:11.**

**నెరవేర్పు :** ఖడ్గమా, నా గొఱ్ఱెలకాపరిమీదను నా సహకారి మీదను పడుము; ఇదే సైన్యములకధిపతి యగు యెహోవా వాక్కు - గొఱ్ఱెల చెదరిపోవునట్లు కాపరిని హతము చేయుము, చిన్నవారిమీద నేను నా హస్తము నుంచుదును; ఇదే యెహోవా వాక్కు. **-జెకర్యా 13:7.**

**ప్రభువు సహోదరులు ఆయనను తృణీకరించుట :**

**ప్రవచనం :** నా సహోదరులకు నేను అన్యుడనైతిని, నా తల్లి కుమారులకు పరుడనైతిని. **-కీర్తన 69:8.**

**నెరవేర్పు :** ఆయన ఇంటివారు సంగతి విని, ఆయన మతి చలించియున్నదని చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి. **-మార్కు 3:21.**

యూదా పర్ణశాలల పండుగ సమీపించెను గనుక ఆయన సహోదరులు ఆయనను చూచి - నీవు చేయుచున్న క్రియలు నీ శిష్యులును చూచునట్లు ఈ స్థలము విడిచి యూదయకు వెళ్ళుము. బహిరంగమున అంగీకరింపబడ గోరు వాడెవడును తన పని రహస్యమున జరిగింపడు. నీవు ఈ కార్యములు చేయుచున్నయెడల నిన్ను నీవే లోకమునకు కనబరచుకొనుమని చెప్పిరి. ఆయన సహోదరులైనను ఆయనయందు విశ్వాసముంచలేదు. **-యోహాను 7:2-5.**

**ప్రభువునకు విరోధముగా అబద్ధసాక్షులు :**

**ప్రవచనం :** నన్ను చెరపవలెనని భక్తిహీనులు తమ నోరు కపటముగల తమ నోరు తెరచియున్నారు వారు నామీద అబద్ధములు చెప్పుకొనుచున్నారు నన్ను చుట్టుకొని నా మీద ద్వేషపు మాటలాడుచున్నారు, నిర్నిమిత్తముగా నాతో పోరాడుచున్నారు. **- కీర్తన 109:2,3.**

**నెరవేర్పు :** ప్రధానయాజకులును మహాసభ వారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధసాక్ష్యము వెదకుచుండిరి కాని అబద్ధసాక్షులనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు. **-మత్తయి 26:59,60.**


**ప్రభువు ప్రేమకు ప్రతిగా ద్వేషం :**

**ప్రవచనం :** నేను చూపిన ప్రేమకు ప్రతిగా వారు నామీద పగపట్టియున్నారు. అయితే నేను మానక ప్రార్థన చేయుచున్నాను. నేను చేసిన మేలునకు ప్రతిగా కీడు చేయుచున్నారు. నేను చూపిన ప్రేమకు ప్రతిగా నా మీద ద్వేషముంచుచున్నారు. **- కీర్తన 109:4,5**

**నెరవేర్పు :** అధిపతి - ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెనని అడుగగా వారు - సిలువవేయుమని మరి ఎక్కువగా కేకలు వేసిరి. **-మత్తయి 27:23.**

**గమనిక :** గత నెల పత్రిక అనివార్య కారణాల వలన అందరికి అందించలేక పోయినందులకు చింతిస్తున్నాము. ఇకపై అలా జరుగకుండునట్లు ప్రార్థించండి.

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2



రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
పాఠకులకు, క్రైస్తవ నాయకులకు,
సేవకులకు మరియు విశ్వాసులకు....

ఈస్టర్ శుభాకాంక్షలు

అల్ఫా ఓమెగా కేటరింగ్ & కుకింగ్

అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును

ప్రొ॥. ఎఫ్రాయిమ్ సెల్: 9704569906

డో.నెం: 23-8 27, సింహగిరి కాలని, గాజువాక -26.

సువార్త ప్రకటించాలని ఆశ ఉందా? అయితే...రండి!

సువార్త ప్రకటించాలని ఆశ ఉంది
కాని నేను ఎలా ప్రకటించాలి?
నేను ఎవరితో వెళ్ళాలి? నన్ను
ఎవరు ప్రోత్సహించు వారు లేరే?
అని కుమిలిపోతున్న మీకు

శుభవార్త... రండి...
మీ కోసము భారముతో కూడిన
సువార్త టీమ్ సిద్ధముగా ఉన్నది.

వివరములకు: 9966353664

Happy EASTER

to Pastors, Christian Leaders, Church Believers, Readers of Real Christian Family and ADARSHA DEGREE COLLEGE Students

ADMISSIONS are in Progress

* ALL COURSES AVAILABLE

ADARSHA DEGREE COLLEGE
PENDURTHI, VISAKHAPATNAM.
CELL : 92466 12285



"రియల్ క్రిష్టియన్ ఫ్యామిలి" అనే ఈ పత్రిక
పుట్టింది మొదలు ఇప్పటి వరకు
వేలాది క్రైస్తవ కుటుంబాలను ఆర్టికల్స్
ద్వారా ఆత్మీయంగా ఉజ్జీవపరుస్తూ,
బలపరుస్తూ అటు దేవునికి
మహిమకరముగాను,
ఇటు కుటుంబాలకు ఆశీర్వాదకరము గాను
నడిపించుచున్న పత్రిక ఎడిటర్ జీవన్ బట్టి ప్రభువును
స్తుతిస్తూ ఈ పత్రిక ఇంకనూ ఆశీర్వాదకరముగా నుండాలని
ఆశిస్తూ... ఈ పత్రిక 4వ వార్షికోత్సవ మరియు

పునరుత్థాన శుభాకాంక్షలు

తెలుపుచున్నవారు...
పి.సుజనమ్మ గారు, కుమారుడు పి.కిషోర్ గారు
కుటుంబ సభ్యులు మరియు లివ్ ఇన్ జీసస్ చర్చి వారు

15 th ANNIVERSARY

నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరమగును. - సామె 10:7

ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు



జననం 20-05-1933 | మరణం 27-04-1999

పందుల నరసింహారావు
Retd. Sub-Inspector of Police

మంచితనానికి మారుపేరుగా మా అందరి హృదయాలలో
నిండిన మీరు మా నుండి దూరమై పదమూడు సం॥లు
గడిచిననూ మీ జ్ఞాపకాలు మా మదిలో మెదులుతూనే ఉన్నాయి.

భార్య : పి.సుజానమ్మ
కుమారుడు : పి.కిషోర్ కుమార్; కోడలు : పి.సెల్వీన

కుమార్తెలు : యం.నిర్మల కుమారి, పి.ఆషా, యన్.స్వరూపరాణి
అల్లుళ్ళు : యం.సింహాద్రి(లేటు), పి.రాజు, యన్.శశిభూషణ్
మరియు దీపు, అను మనుమలు మనుమరాండ్రు

జ్ఞాపకార్థ కూటము : 27-4-15 సా॥ 5.30 లకు మా చర్చి నందు జరుగును.
27-9-37/ఎ, శ్రీనగర్, గుడివాడ గురునాధరావు కాలని, గాజువాక.
సెల్ : 96036 65248



## బహుకరించిన అక్రెలిక్ (గ్లాస్) పోడియమ్

విశాఖ న్యూస్‌లింక్ :- విశాఖ నుంచి పలు క్రైస్తవ సంఘములకు అనేక రీతులుగా తనదైన శైలిలో వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తూ సేవకులను, పరిచర్యలను ప్రోత్సహిస్తున్న "వాసా చారిటబుల్ ట్రస్ట్" చైర్మన్ జె.పి.వాసా మరియు శ్రీమతి రోజ్ ఇందిరా వాసా గార్లు అక్రెలిక్(గ్లాస్) పోడియమ్‌ను "జీసస్ హౌస్ ఆఫ్ ప్రేయర్", రావులమ్మపాలెం, సబ్బవరం సంఘము నడిపిస్తున్న పాస్టర్ విజయ్ కుమార్ గారికి బహుకరించిన విధము ప్రశంస నీయమైనది. ఇంకా ఇలాగునే పలువురుకు వీరు వీరి పరిచర్య ద్వారా సహకరించునట్లు మీ ప్రార్థనలో జ్ఞాపకము చేసుకొనగలరు.

**క్రీస్తు తండ్రియైన దేవునికి సంపూర్ణముగా లోబడ్డాడు, మరి నీవు లోబడుచున్నావా ?**

# UNITED CHURCH



మన కొరకు 39 కొరడా దెబ్బలతో చీల్చబడి,
ఆకాశానికి భూమికి మధ్యలో,
మూడు మేకుల మధ్య వ్రేలాడదీయబడి,
మరణించి సమాధి చేయబడి మృత్యుంజయుడై
తిరిగి లేచిన ఏకైక దేవుడైన సర్వశక్తుడైన
యేసుక్రీస్తు శుభనామములో...
పాఠకులకు, సేవకులకు, యునైటెడ్ సంఘ సభ్యులకు

## పునరుత్థాన శుభాకాంక్షలు



Rev.P. PETER MANOHAR M.A.,B.D.,M.min
Pastor : 9603779785

N. MARTIN LUTHER M.A.,B.L
Deacon Board Chairman:9885403554

K. PRASAD KUMAR
Treasurer : 9640738992

P. SUVARNA RAJU B.A.,P.G.D.M.M
Secretary : 9247417775

యునైటెడ్ చర్చి, మల్కాపురం (పోస్ట్), విశాఖపట్నం - 11. ఫోన్: 0891 - 2709634



పాఠకులకు
క్రైస్తవ నాయకులకు
సేవకులకు మరియు
ట్రస్ట్ మెంబర్స్ అందరికి

## ఈస్టర్ శుభాకాంక్షలు

VASA CHARITABLE TRUST
J.P. VASA (Chairman )
and Smt. Rose Indira vasa
VISAKHAPATNAM



## పునరుత్థాన శుభాకాంక్షలు





రాజాబాబు. పడమట
"గ్రేస్ గాస్పల్ టి.వి.ఛానల్" ఫౌండర్, "పరలోక కాంతి" పత్రిక ఎడిటర్
సెల్ : 9885137635, 8019858188

గత మూడు సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తూ పలు రాష్ట్రములకు ప్రత్యేక ఆశీర్వాదకరమైన పత్రికగా అలాగే వేలాది కుటుంబాలకు దీవెనకరమైన పత్రికగా నడిపించబడుతున్న ఈ పత్రికను బట్టి, పత్రికను నడిపిస్తున్న నా ప్రియ మిత్రుడు జీవన్ బట్టి నేను ప్రభువుని ఎంతగానో స్తుతిస్తున్నాను. ఈ పత్రిక ఇంకను వేవేల కుటుంబములకు, సంఘములకు ఆశీర్వాదకరముగా నడిపించబడాలని ఆశిస్తూ...
ప్రియమైన పాఠకులకు, ఎడిటర్ జీవన్ గార్కి పత్రిక 4వ వార్షికోత్సవ మరియు పునరుత్థాన శుభాకాంక్షలు.

పాఠకులకు, సేవకులకు, విశ్వాసులకు,
జె.సి.హోమ్ యాజమాన్యం మరియు పిల్లలకు
మరియు ఎడిటర్ జీవన్ గారికి ఇవియే మా
ఈస్టర్ శుభాకాంక్షలు.



వై. ఆత్మజ్యోతి విశ్వాస కుమార్, B.A., B.L. (C.L.)
వై. హేమ హారీష్
సెల్ : 9949600364, 9989200884

వై. హేమంత్ కుమార్, S.C.రైల్వే.
వై. తబిత, చి॥ వై. చార్వి శ్రీ
సెల్ : 9989200884

RAJ
SOUNDS, MIC & LIGHTING

నేటి తరాన్ని క్రీస్తు
సన్మార్గములోనికి నడిపించుటకు
కుటుంబమంతటికి కావల్సిన
సరియైన, చక్కనైన
రియల్ పత్రిక "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి".
ఈ పత్రికను ఆశీర్వాదకరముగా నడిపిస్తున్న
బ్రదర్ జీవన్ గార్కి, పాఠకులకు, నాయకులకు,
సేవకులకు మరియు విశ్వాసులకు




బ్రదర్.
డేవిడ్ రాజు
9948855577
9618855577

## ఈస్టర్ శుభాకాంక్షలు

Kanithi Road, Nr. Ratna vari vantillu,
Gajuwaka, Visakhapatnam-26


క్రీస్తు నీ కొరకు అన్ని విషయములలో మాదిరి ఉంచాడు. మరి నీవు ఆ మాదిరిలో నడుస్తున్నావా?




ఈ పత్రికను అనేక కుటుంబాలకు ఆశీర్వాదకరముగా ముఖ్యముగా నేటి యువతకు పురుగొల్పు విధముగా చిన్నారులను ఆనందింపజేసేదిగాను, ఎప్పటికప్పుడు క్రైస్తవ లోకములో జరుగుచున్న న్యూస్‌ను అందించుచున్న ఈ పత్రిక ఎడిటర్ గార్కి... రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పాఠకులకు, సేవకులకు, నాయకులకు మరియు బేతేల్ ప్రేయర్ మందిర్ సంఘ సభ్యులకు
**మహిమాన్వితుడైన యేసుక్రీస్తు నామములో ఈస్టర్ శుభాకాంక్షలు**

**YOUNG REVIVALS**
*(Under Bethel Prayer Mandhir)*
VISAKHAPATNAM




**J.C.HOME** అనే అనాథ ఆశ్రమములో పోషించబడుచున్న దేవుని పిల్లలకు మీరు సంవత్సరములో **ఒక్క రోజు స్పాన్సర్ (365-1)** చేయవచ్చు. అది కూడా మీ పుట్టినరోజు, పెళ్ళిరోజు లేదా ఏ శుభ సందర్భానైన స్పాన్సర్ చేసి **పిల్లల్ని ఆనందింపజేయవచ్చు.** ఇప్పటికే మీలో కొంతమంది ఇలా చేస్తున్నారు - మీకిష్టమైతే ముందుగా డేట్ బుక్ చేసుకోగలరు. మీకు తెలిసిన వారికి తప్పక చెప్పండి.







*Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152. Printing : SRI NEW TEC PRINT NEEDS.*